01ATP04F_01ATP04F.qxd 04-02-2026 PM 11:14 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 05 ఫిబ్రవరి 2026 పేజీలు : 04




సచివాలయంలో చర్చిస్తున్న మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్

# కేంద్ర బడ్జెట్‌లో మన జిల్లాకే అధిక నిధులు రాబట్టాలి..!

- అమరావతిలో జిల్లాఅభివృద్ధిపై చర్చించిన మంత్రులు...!

**ధర్మవరం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త**

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను బుధవారం మర్యాదపూర్వకంగాకలిసిన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత. శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధిపై చర్చించిన ఇరువురు మంత్రులు. రాబోయే బడ్జెట్ లో జిల్లాకు అధిక నిధులు రాబట్టే అంశంపైనా చర్చించినట్లు మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని మోడీ హయాంలో భ్రష్టు పట్టించారు

- ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శ - పలుగు,పార పట్టి కూలీలతో మమేకమైన షర్మిల



ఉపాధి కూలీలతో సమావేశమైన వైయస్ షర్మిళారెడ్డి



ఉపాధి పనులలో పలుగు పట్టిన వైయస్ షర్మిలరెడ్డి

**బత్తలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

కేంద్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు ఉపాధి హామీ పథకం అద్భుతంగా నడిచిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి పథకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి విమర్శించారు. మన్రేగా పరిరక్షణ యాత్రలో భాగంగా సత్యసాయి జిల్లాలో కొనసాగుతున్న మూడవ రోజైన బుధవారం మండలంలోని రాఘవంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యక్తిగతంగా వైయస్ షర్మిలరెడ్డి పరిశీలించారు. కూలీలతో మమేకమై పలుగు పార పట్టి మట్టెత్తి కూలీలతో కష్టసుఖాలను తెలుసుకున్నారు.ఉపాధి హామీ కూలీలు, స్థానికులతో మాటామంతి కలుపుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైస్సార్ హయాంలో ఉపాది హామీ పథకం మొదలై కాంగ్రెస్ అధికారంలో ఉన్న 10 ఏళ్ల పథకం అద్భుతంగా నడిచిందన్నారు.మోడీ అధికారంలో వచ్చాక ఉపాధిని బ్రస్టు పట్టించి ఉపాధికి గ్రహణం పట్టించారని విమర్శించారు.మన్రేగాను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పథకానికి అయ్యే ఖర్చు 86 వేల కోట్లు కాగా ఈ మొత్తాన్ని బీజేపీ కాంట్రాక్టర్ల జేబుల్లో పెట్టేందుకు కొత్త చట్టం తెచ్చారని ధ్వజమెత్తారు.విబి గ్రామ్ జి అనే చట్టం ఒక పనికి మాలిన పథకమని రాష్ట్రాల మీద భారం తప్పా లాభం లేదన్నారు. రాష్ట్రం మీద 40 శాతం భారం వేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రానికి 40 శాతం నిధులు ఇవ్వకపోతే పథకం ఆగినట్లేనన్నారు.మన్రేగాలో 7 గంటలు పని చేయాల్సి ఉండగా మోడీ తెచ్చిన కొత్త చట్టంతో 12 గంటలు పని చేయాల్సి వస్తుందన్నారు.125 రోజుల పని బూటకం మోసమన్నారు.మన్రేగా కింద 100 రోజులు ఉంటేనే సగటున 50 రోజులు పని కల్పించలేదని కాంగ్రెస్ హయాంలో 100 రోజులు పని ఒక హక్కుకాగా బీజేపీ అధికారంలోకి వచ్చాక సగటున 52 రోజుల్సు పని కల్పిస్తున్నారన్నారు.చేసిన పనికి కూడా వేతనాలు చెల్లించకుండా 100 రోజులు పని ఇవ్వలేన్ని వాళ్ళు 125 రోజులు ఇస్తామనడం హాస్యాస్పదమన్నారు.

పేదల నుంచి వ్యతిరేకత రాకుండా 125 రోజులు అని మభ్యపెడుతున్నారని గ్రామ్ జి చట్టం ద్వారా మళ్లీ వలసలు పెరుగుతాయని,గ్రామాల్లో ఆకలి చావులు పెరుగుతాయని,గ్రామ్ జి చట్టం పేదల పొట్టలు కొట్టే చట్టమని,మన్రేగా కింద పనులు గ్రామ సభలు నిర్ణయించేవన్నారు. గ్రామ్ జి చట్టంతో పనులు కేంద్రం నిర్ణయించి మన గ్రామంలో ఏం పని కావాలో కేంద్రానికి ఏమి తెలుసని ప్రశ్నించారు.నాడు పని జరిగే చోట సౌకర్యాలు కల్పించగా నేడు పని జరిగే చోట మంచినీళ్లు కూడా అందుబాటులో లేవన్నారు.రాష్ట్రంలో 18 లక్షల జాబ్ కార్డులు తొలగించారని వైస్సార్ హయాంలో కోటి 10 లక్షల కార్డులు ఉండేవన్నారు.5 ఏళ్ల కాలంలో దాదాపు 50 లక్షల జాబ్ కార్డులు తొలగించారనిరాష్ట్రంలో ఉపాధి హామీ పని రక్షణకు పేదలు ముందుకు వచ్చి కాంగ్రెస్ చేసే పరిరక్షణ పోరాటంలో ఉపాధి కూలీలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్సీ జన సంఘం నాయకులు8 వైఎస్ షర్మిలారెడ్డికి చేనేతలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆత్మహత్యల ఘటనలపై వివరాలతో కూడిన ప్రతిపత్రాన్ని అందజేశారు.రాఘవంపల్లి గ్రామానికి వచ్చిన వైఎస్ షర్మిలారెడ్డిని గౌరవిస్తూ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ కూడా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని పథకం పేరు మార్పును కచ్చితంగా ఖండిస్తున్నామని ఎస్సీ జన సంఘం నాయకులు సాకే వినయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎనుముల నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, చైతన్య,సిహెచ్ వినోద్ కుమార్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అజయ్, ఓబులేష్,నవీన్ సాయి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,బహుజన పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మాలవంతం రాంప్రసాద్, సోమనాథ్,చంద్ర, నిడిగల్లు దను,సాకే కుళ్లయప్ప తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి మున్సిపల్ బడ్జెట్ రూ.142.35 కోట్లు

- గత ఏడాది కంటే రూ.41 కోట్లు అదనం
- విజన్ ఉంటేనే ఇంతటి లక్ష్యం సాధ్యం
- ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



హాజరైన కౌన్సిలర్లు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

తాడిపత్రి మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ సమావేశాన్ని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వైస్‌చైర్మన్ షెక్షావలి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ దాదాపు 142.35 కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025-26 బడ్జెట్ కంటే ఈ ఏడాది అదనంగా 41 కోట్లు అదనంగా రూపొందించారు. బడ్జెట్‌లో తాగునీటి సరఫరాకు 21.06 కోట్లు, భూగర్భ మురుగునీటి పారుదల కోసం 20.65 కోట్లు, సోలార్ వాటర్‌ప్లాంట్ కోసం 6 కోట్లు, సిసి రోడ్ల నిర్మాణానికి 4.20 కోట్లు, షాపులు, ఫంక్షన్‌హాల్స్ నిర్మాణానికి 7.81 కోట్ల రూపాయలను కేటాయించారు. బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు మోజువాణి ఓటుతో ఆమోదించారు. పన్నుల ద్వారా 11.03 కోట్లు, స్టాంప్ డ్యూటీ ద్వారా 8 కోట్ల రూపాయలు, అద్దెల వల్ల 3 కోట్ల రూపాయలు, అమ్మకం, ఫీజులు, యూజర్ చార్జీల నుండి 9.57 కోట్ల రూపాయలు, నాన్‌ప్లాన్ గ్రాండ్స్ కింద 1.82 కోట్ల రూపాయల అంచనా వేశారు. జీతబత్యాల కోసం 7.68 కోట్లు, నిర్వహణ ఖర్చుల కింద 20.17 కోట్లు, అమృత్ పథకం అప్పు చెల్లింపు కోసం 4.04 కోట్లు, అభివృద్ధి పనుల కోసం 5.92 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడిపత్రి లాంటి చిన్న మున్సిపాలిటీలో ఇంత బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆశ్చర్యంగా వుందన్నారు. విజన్ వుంటనే ఇంతటి లక్ష్యం సాధ్యంకాదన్నారు. 11 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు అవుతుందంటే ఆశామాషీ కాదన్నారు. సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ ద్వారా 35 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేందుకు మున్సిపాలిటీ వారు చేస్తున్న కృషి పట్టుదల వల్లే సాధ్యమవుతోందన్నారు. మున్సిపాలిటీలో పన్నులు చెల్లించే విధంగా కౌన్సిలర్లు, సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. 61 కోట్ల రూపాయలను మౌళిక సదుపాయాల కల్పన కోసం కేటాయించారన్నారు. అమృత్ 1.0 పథకంలో తాడిపత్రి మున్సిపాలిటీ వెనుకబడి వుందన్నారు. దాని కోసం ప్రతినెలా 30 లక్షల రూపాయలు రుణం చెల్లింపు చేస్తున్నారన్నారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు తాడిపత్రి మున్సిపాలిటీనే సొంతంగా నిధులు సమకూర్చుకుంటుందన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకెళ్లి వచ్చే ఏడాది బడ్జెట్ 10 శాతం పెంచేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మా కుటుంబాన్ని ఇంతటి స్థాయికి తెచ్చిన తాడిపత్రిని మరువలేమని అభివృద్ధి కోసం ప్రతీది ఇంట్రెస్ట్‌గా చేయడం వల్లే సాధ్యమయిందన్నారు. మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడానికి చాలా ప్రణాళికలు వున్నాయన్నారు. రాష్ట్రంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న ఏకైక మున్సిపాలిటీ తాడిపత్రి అని ఒక మెగావాట్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే ఎమ్మెల్యే కష్టపడి అనుమతి ఇప్పించారన్నారు. మున్సిపాలిటీ సొంత నిధులతోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని దీనివల్ల ప్రతి నెలా 22 లక్షల రూపాయలు విద్యుత్ బిల్లులు ఆదా అవుతాయని ఆ మొత్తాన్ని అభివృద్ధి పనులకు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. అంతకుమునుపు వైస్‌చైర్‌పర్సన్ తలారి అరుణ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 13 అంశాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, టిడిపి కౌన్సిలర్లు, వైసిపి కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ పనులు పునఃప్రారంభించి వేగంగా పూర్తీ చేయాలి



- -హంద్రీనీవా కాలువను 6,000 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలి
- -జగన్ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్‌ను చేపట్టి రూ.1,000 కోట్లు ఖర్చు చేసింది
- -గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు వాదన వినిపించలేకపోతున్న చంద్రబాబు ప్రభుత్వం
- -మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి
- -పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 'ఛలో పోతిరెడ్డిపాడు' వాల్ పోస్టర్ల విడుదల

ఛలో పోతిరెడ్డిపాడు వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్‌పీపీ నాయకులు, కార్యకర్తలు

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

వరప్రసాదిని అయిన రాయలసీమ లిఫ్ట్ పనులను ప్రభుత్వం పునః ప్రారంభించి వేగంగా పూర్తీ చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈనెల 5న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఛలో పోతిరెడ్డిపాడు' కార్యక్రమం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు వద్ద నిర్వహిస్తున్న బహిరంగ సభకు రాయలసీమ 4 జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరవుతున్నారన్నారు. హంద్రీనీవా కాలువను 6,000 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. గాలేరు-నగరిను హంద్రీనీవాతో అనుసంధానం చేయాలని తద్వారా హంద్రీనీవా సుజల స్రవంతి జలాలను అనంతపురం, కర్నూల్‌కు పరిమితం చేసి గాలేరు-నగరి జలాలను కడప, చిత్తూరు జిల్లాలకు ఇవ్వాలన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2000 మే నెలలో రాయలసీమ లిఫ్ట్ పనులను ప్రారంభించి 2024 వరకు 1,000 కోట్ల రూపాయలను ఖర్చు చేశారన్నారు. గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాల కారణంగా పనులు ఆగిపోయాయన్నారు. ఇదే రీతిలో తెలంగాణలో కల్వకుర్తి ఎత్తిపోతలను గ్రీన్ ట్రిబ్యూనల్ ఆపేస్తే ఆ ప్రభుత్వం అనుమతులు సాధించుకుందన్నారు. అదే తరహాలో చంద్రబాబు ప్రభుత్వం వాదనలు వినిపించి స్టే సాధించి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ముందుకు వెళ్లేదన్నారు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ ముందు ప్రభుత్వం వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తీ అయితే ఇప్పటికే అనుమతులుండి నిర్మాణం జరుగగా గాలేరు-నగరి, తెలంగాణ ఎస్ఆర్‌బీసీ ఆయకట్టుకు స్థిరత్వం ఏర్పడేదన్నారు. అయితే రాయలసీమ ప్రాంత వాసి అయిన మంత్రి పయ్యావుల కేశవ్ సైతం రాయలసీమ లిఫ్ట్‌ను ఇది పనికిరాని ప్రాజెక్ట్ అని చెప్పడం దురదృష్టకరమన్నారు. రాయలసీమ ప్రజలకు ద్రోహం జరుగకుండా జగన్ రాయలసీమ లిఫ్ట్ చేపట్టి పనులను వేగవంతం చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వ చర్యలు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాటలను బలపర్చేలా ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను ఒక్కరు కూడా ఖండించకపోగా జగన్, వైఎస్సార్‌సీపీపై ఎదురుదాడి చేస్తున్నారన్నారు. గండికోటలో అవసరమైనన్ని నీళ్లు ఉన్నాయని ఆ నీటిని చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు కేటాయించి హంద్రీనీవా నీటిని ఆదా చేయవచ్చన్నారు. వాటిపై దృష్టిపెట్టి అదనంగా నీళ్లు తీసుకురాలేక ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు.

చంద్రబాబు, పవన్ వ్యవహారం మురికినీటిలోపడ్డ ఎలుకల్లా తయారైంది:

తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డుపై సుప్రీం ఆదేశాలతో నియమితులైన సిట్ విచారణచేసి జంతువుల కొవ్వు కలవలేదని నివేదిక ఇచ్చిన తరువాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పరిస్థితి మురికినీటిలో పడ్డ ఎలుకల్లా తయారైందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. తాము తవ్వుకున్న గోతిలో తామే పడ్డట్టు వారి పరిస్థితి ఉందన్నారు. ప్రపంచంలోనే ప్రాశస్త్యం ఉన్న పవిత్రమైన వెంకటేశ్వరస్వామి లడ్డును అపవిత్రం చేసి టీటీడీ ప్రతిష్టను దిగజార్చి భక్తుల మనోభావాలను దెబ్బతీయడంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఇప్పటికైనా వారు ప్రజలకు క్షమాపణలు చెప్పకుండా కమీషన్ ఏర్పాటు చేశామని చెప్పడం చూస్తే లడ్డులో కొవ్వు కలిసిందని చెప్పించేంతవరకు వదలమన్నట్టు ఉందన్నారు. జగన్, వైఎస్సార్‌సీపీపై కక్ష తీర్చుకోవడానికి పవిత్రమైన లడ్డును అడ్డుపెట్టుకోవడం మహా పాపమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు సి.పి.వీరన్న, ఈడిగ ప్రసాద్, జి.ఎర్రిస్వామిరెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, ఎం.అశోక్‌కుమార్, సోమశేఖర్‌రెడ్డి, ఏ.సి.ఎర్రిస్వామి, ఎం.బసవరాజు, కౌడికి గోవిందు, మోపిడి సిద్దప్ప, మల్లెల జగదీష్, భూమా కమలమ్మ, బోయ సుశీలమ్మ, సద్దుల వెంకటేశ్వర్లు యాదవ్, డిష్ సురేష్, బి.ఆసీఫ్, వడ్డే ఆంజినేయులు, కురుబ ప్రకాష్, బషీర్, ఆరే రాజేష్, ఈశ్వర్‌బాబు, అంగదాల అంజి, నిమ్మల రమణ, సతీష్, ధనుంజయ, నరేష్, కమ్మటి రామాంజినేయులు, మీరంబాషా, ఆంజినేయప్రసాద్, మహానంది తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు అసలు ద్రోహి జగన్మోహన్ రెడ్డి

సాగునీటి ప్రాజెక్టులపై బొత్తిగా అవగాహన లేకపోవడంతోనే దాటవేత మాటలు: విప్ కాలవ




విలేకరులతో మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు అసలు ద్రోహి అని సాగునీటి ప్రాజెక్టులపై జగన్మోహన్ రెడ్డికి బొత్తిగా అవగాహన లేదని దీంతోనే ప్రజలను కళ్లిబల్లి మాటలతో మభ్యపెడుతున్నాడని సాగునీటి ప్రాజెక్టులను అత్యంత వివాదాస్పదంగా మార్చి, సీమ ప్రయోజనాలకు శాశ్వతంగా గండి కొట్టిందని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయదుర్గంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమకు మిగులు జలాల ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహానాయకుడు స్వర్గీయ ఎన్టీరామారావేనన్నారు. వరద జలాల ఆధారిత ప్రాజెక్టు ద్వారా సీమ కరువును శాశ్వతంగా రూపుమాపవచ్చని తొలిసారి ఆయన ఆలోచించారన్నారు. ఫలితంగా హంద్రీనీవా, గాలేరు నగరి, తదితర ప్రాజెక్టులకు ప్రాణం పోశారన్నారు. అలాగే చెన్నైకి తాగునీటి సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతో తెలుగుగంగ పథకాన్ని చేపట్టారన్నారు. ఈ మూడు ప్రాజెక్టులు చేపట్టకపోయి ఉంటే రాయలసీమ పరిస్థితి అత్యంత ఘోరంగా ఉండేది అన్నారు. ఎక్కడో కురిసిన వర్షపు నీటిని ఈ ప్రాజెక్టుల ద్వారా తీసుకొచ్చి నేడు రాయలసీమలో వేసవి కాలంలో సైతం చెరువులు నింపామన్నా, భూగర్భ జలాలు పెరిగాయన్నా అందుకు అధ్యుడు ఎన్టీఆర్ కాగా ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఇది ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఘనంగా, గర్వంగా చెప్పుకునే విషయమన్నారు. రాయలసీమ కరువు, వెనుకబాటుతనాన్ని రాజకీయ లబ్ధికి ఉపయోగించుకున్న పార్టీలు నాడు కాంగ్రెస్ నేడు వైసీపీ లేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల నాయకులు రాయలసీమకు చేసిన ద్రోహం అంతా ఇంత కాదన్నారు. మీరు ఏమి చేశారని పోతిరెడ్డిపాడుకు సందర్శన పెడతారని వైసీపీ నేతలను కాలవ నిలదీశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో జగన్మోహన్ రెడ్డి వందల కోట్ల రూపాయలు స్వాహా చేశారని చెప్పుకోవడానికి పెడుతున్నారా అని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కేవలం జగన్మోహన్ రెడ్డి దోపిడీ చేయడానికి ఈ ప్రాజెక్టును ప్రారంభించారని చెప్పుకోవడానికి వెళుతున్నారా అని ధ్వజమెత్తారు. ఏమి చేశారని మీరు రాయలసీమ పేరు ఎత్తుతారు..? ఈ ప్రాంతం గురించి మాట్లాడతారన్నారన్నారు. ఈ ప్రాజెక్టుకు 2020లోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అభ్యంతరాలు చెప్పినా మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి 2024 వరకు ఎందుకు అనుమతులు తెప్పించలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. నికర జలాల ఆధారిత తుంగభద్ర ఎగువ కాలువ మరమ్మతులు కూడా పట్టించుకోని నాటి జగన్ ప్రభుత్వం, హంద్రీనీవాకు కనీసం విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేని వారు రాయలసీమకు అదనంగా చుక్క నీరు ఇవ్వలేని అసమర్థత మీది కాదా ..? అని నిలదీశారు. ఇలాంటివారు నేడు రాయలసీమ గురించి మాట్లాడుతుంటే..! దయ్యాలు వేదాలు వల్లించినట్లు లేదా అని రాజకీయ నిపుణులు ఒకసారి ఆలోచించాలన్నారు. సీమ ప్రాజెక్టులు, సాగునీటి వనరుల్లో సుమారు 464 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థం ఉందన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల దాదాపు 360 టీఎంసీల నీటిని నిలువ చేసుకోగలుగుతున్నామంటే. ! చంద్ర బాబు వల్ల అది సాధ్యమైందని స్పష్టం చేశారు. నేడు అనంతపురం జిల్లాలో ఒక పీఏబీఆర్ మొదలు ఎంపీఆర్, జీడిపల్లి, గొల్లపల్లి తదితర రిజర్వాయర్లతో పాటు అనేక చెరువులు, కుంటలు 80శాతం పైగా నీటితో కళకళలాడుతున్నాయంటే ఆ ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. రాయలసీమపై చంద్రబాబుకు ప్రత్యేక బాధ్యత, అభిమానం, రైతుల పట్ల మమకారం ఉంది కాబట్టే సీమ ప్రాజెక్టులకు ఆయన పెద్దపీట వేస్తున్నారన్నారు. భారీ ఎత్తున నిధులు ఇచ్చి ప్రాజెక్టులను వేగంగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. 2014 19 మధ్య సీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,100 కోట్ల ఖర్చు పెట్టిన ఘనత చంద్రబాబు దేనన్నారు. అందులో హంద్రీనీవా ప్రాజెక్టుకే అధిక మొత్తం ఖర్చు చేశారన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల కాలంలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ప్రాజెక్టులకు ఖర్చు చేశారని దుయ్యబట్టారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏడాదిన్నర కాలంలో ఈ ప్రాంత సాగునీటి రంగానికి రూ.8వేల కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. మరి ముఖ్యంగా

మిగతా 3లో...

# కేంద్రమంత్రి, నారాలోకేష్‌తో కలిసి అల్పాహారానికి హాజరైన ఎంపి అంబికా



కేంద్ర మంత్రి, నారాలోకేష్‌తో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆహ్వానం మేరకు ఢిల్లీలోని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్వగృహంలో నిర్వహించిన అల్పాహార విందుకు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనానరాయణ హాజరైనట్లు తెలియజేశారు. అనంతరం ఎంపీలతో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని నారా లోకేష్ స్పష్టంగా తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగుదామన్నారన్నారు.

# గంజాయికి బలవుతున్న బాల్యం

పరివర్తన ప్రశ్నార్థకం..భవిత భయానకం..!



**తాడిపత్రి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి పలు చోట్ల ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఓ సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వేలో 12-13 ఏళ్ల వయసు నుంచే విద్యార్థులు మత్తుమందులకు అలవాటు పడుతున్నారనే దిగ్భ్రాంతికర వాస్తవం బయటపడటం అందరినీ ఆందోళనకు గురిచేసింది. అలాంటి సంస్కృతి మన చుట్టూ కూడా అల్లుకుంటోందంటే ఎంత బాధాకరమో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిందే. విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తరచూ పోలీసులు పలు పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నా అక్కడక్కడ కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తాడిపత్రి, యాడికిలో యువతను లక్ష్యంగా చేసుకొని కొందరు గంజాయిని సరఫరా చేస్తున్నారనేది వదంతులుగానే అందరూ భావిస్తూ వచ్చారు. కానీ తాడిపత్రిలోని చుక్కలూరు రోడ్డులోని వంతెన, బుగ్గరోడ్డులోని వంతెన సమీపంలోనూ, తాడిపత్రి రైల్వేస్టేషన్ సమీపంలోనూ, చాంద్ టాకీస్, నంద్యాలరోడ్డు, నందలపాడు, ఆంజనేయ బొమ్మ సమీపంలోనూ, యాడికి మండలంలో చందన రోడ్డులోని సరస్వతి విద్యామందిరం సమీపంలోనూ, గుండుమోరీ వద్ద పెట్రోల్ బంకు సమీపంలోనూ, యాడికిలోని నీలగిరి బావి సమీపంలోనూ చీకటి పడగానే గంజాయి సేవించే ప్రాంతాలుగా జనం బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న యువత నడవడికను చూసి జనం బేంబేలెత్తిపోతున్నారు. తాడిపత్రి, యాడికి ప్రాంతాల్లో పరిశ్రమల్లో పనులు చేసుకోవడానికి, రాయలచెరువు ప్రాంతంలో అరటి కోతలకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని లక్ష్యంగా చేసుకొని గుంతకల్లు నుంచి సరఫరా చేస్తున్న అసాంఘిక శక్తులు స్థానిక యువతను కూడా ఈ రొంపిలోకి దించుతున్నట్లు తెలుస్తోంది. యాడికి మండలంలోని ఓ పాఠశాలలో 14 ఏళ్ల విద్యార్థులు కొందరు గంజాయి తమ పుస్తకాల సంచుల్లో తీసుకొని రావడం చూసిన ప్రధానోపాధ్యాయురాలు మొదటి సారి మందలించి వదిలేశారని, రెండోసారి గట్టిగా హెచ్చరించినా వారి ప్రవర్తనలో పరివర్తన లేకపోవడంతో మూడో సారి దొరికినప్పుడు ఆమె నిస్సహాయతతో స్థానిక పోలీసుల దృష్టికి తీసుకొని పోయారని సమాచారం. అంతేగాకుండా గుట్కా, మద్యం, కల్లు సేవించి తరగతులకు వస్తున్నారని, చిన్న చిన్న కత్తులు, ఇనుప రాడ్లు తీసుకొని రావడంతో వాటిని స్వాధీనం చేసుకొని పరిస్థితి తీవ్రతను స్థానిక విద్యాధికారుల దృష్టికి తీసుకొని పోయినట్లు తెలుస్తోంది. బోధనేతర మహిళా సిబ్బందిపై కూడా కొందరు విద్యార్థులు అసభ్యంగా ప్రవర్తించినట్లు వాదనలు వినిపించాయి. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఎంఈవో-1, ఎంఈవో-2లు ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని కట్టు తప్పుతున్న క్రమశిక్షణను సమన్వయంతో గాడిన పెట్టాలని సూచిస్తూ, పరిస్థితి తీవ్రతను, సమీపంలో గుట్కా విక్రయాలను కూడా కట్టడి చేయాలని పోలీసులను కోరినట్లు సమాచారం. యాడికికి చెందిన కొందరు యువకులు ఇటీవల గంజాయికి బానిసలుగా మారి కట్టుతప్పుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. యాడికిలో రాజకీయంగా ఎదగాలనే ఇద్దరు వ్యక్తులు యువతను తమవైపు తిప్పుకోవడానికి గంజాయిని అలవాటు చేసి అసాంఘిక కార్యకలాపాలకు వాడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో బాధ్యత తీసుకొని పిల్లల నడవడికను మార్చి వారిని తులసి వనంలో గంజాయి మొక్కల్లా మారకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఇల్లు లేని పేదల కు పట్టాల పంపిణీ

### లబ్ధిదారులు, ప్రజలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి

రాయదుర్గం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో దాదాపు 3,000 మందికి పైగా ఇళ్ల స్థలాల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్ లో ఉన్న మార్కెట్ యార్డులో ఈనెల 5వ తేదీన (గురువారం) ఈ కార్యక్రమం నిర్వహించబోతునామన్నారు. అధికారులు, లబ్ధిదారులు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నేతలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు నటకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు నివ్వండి

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప



అంగన్వాడీ కేంద్రంలో ఎస్టీ కమిషన్ సభ్యులు

కళ్యాణదుర్గం రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నేటి సమాజంలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప పేర్కొన్నారు ఆయన నియోజకవర్గ పరిధిలోని ముద్దినాయన పల్లి అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల ను అరికట్టడానికి ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అవగాహన కల్పించి బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాలలోని సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ విధులను పారదర్శకంగా నిర్వహించాలని పౌష్టికాహారాన్ని లబ్ధిదారులందరికి అందజేసి ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలన్నారు . స్థానిక అంగన్వాడీ కేంద్రం లో 8 మంది గర్భవతులకి సామూహిక సీమంతం నిర్వహించారు, చిన్నారులతో కలసి ప్రీస్కూల్ కార్యక్రమాలలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు, అంగన్వాడి కేంద్రం పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న సూపర్ వైజర్ సుధా ఎంఈఓ విజయకుమారి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీలో చేరిన నాలుగు కుటుంబాలు



వైసిపి పార్టీ కండువా వేయించుకున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామంలో టిడిపి పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. గ్రామాని కి చెందిన పూజారి రామకృష్ణ , కొర్లకుంట నర్సి రెడ్డి , పూజారి చలపతి, ఊరిముం దర ఎర్రిస్వామి అనే నాలుగు కుటుంబాలు టిడిపిని వీడి మాజీ ఎంపీ కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి తలారి రంగయ్య వైఎస్ఆర్ సీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సంతే కొండాపురం గ్రామంలో గ్రామస్తుల అందరి ఆధ్వర్యంలో మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతో టీడీపీ నాయకులు ఏకపక్ష ధోరణిగా వ్యవహరించుచుండడంతో టిడిపి నాయకులు దేవుడు విషయంలో కూడా రాజకీయ రంగు పులుముతుం డడంతో తాము టిడిపి పార్టీ పట్ల నాయకుల పట్ల విరక్తి చెంది, ఏకపక్ష దూరణిని వ్యతిరేకిస్తూ తాము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని వారు తెలిపారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కొర్లకుంట రాము, మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు జనార్ధన, నాయకులు చనమల్ల, నారాయణ, రామస్వామి, ప్రశాంత్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 40. 41 పట్టాదారులు విచారణకు హాజరకండి : తాసిల్దార్ బ్రహ్మయ్య

కనేకల్లు ఫిబ్రవరి 04 ప్రభాతవార్త



మాట్లాడుతున్న తాసిల్దార్ బ్రహ్మయ్య

కనేకల్లు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 40. 41 సర్వే నంబర్ల పట్టాలు కలిగిన లబ్ధిదారులు ఫిబ్రవరి 7.8 తేదీలలో తమ ప్లాట్లు దగ్గర విచారణకు హాజరు కావాలని తాసిల్దార్ బ్రహ్మయ్య ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ కనేకల్ మండలంలోని సర్వేనెంబర్ 40. 41 గల ఇంటి పట్టాలు రద్దయినందున ఈ లేఔట్ నందు గల ఇంటి స్థలం ఆక్రమణకు గురి అవుతున్నందున ఇంటి పట్టాలు మంజూరు కొరకు ప్రజాసంఘాలు అర్జీలు ఇస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటి పట్టాలు జారీలు చేయుటకుగాను ఫిబ్రవరి 7 మరియు 8వ తేదీన కనేకల్ సర్వేనెంబర్ 40. 41 లో రద్దయిన భూమి నందు ఆక్రమించుకున్నందున విచారణకు హాజరై సంబంధిత ప్లాటు దగ్గర పట్టాలతో ఉండి వారి అభ్యంతరాలను ధ్రువపత్రాలను అందించాలని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు.

## ఆటో డ్రైవర్‌పై ఫోక్సో కేసు నమోదు

గుత్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తిరుమలేశుపై బుధవారం పోలీసులు పోక్సో కేసు, అత్యాచారం కేసులను నమోదు చేశారు. వివరాలు ఇలాఉన్నాయి. గ్రామానికిచెందిన ఓమైనర్‌బాలిక పట్టణంలోని అనంతపురంరోడ్డులోఉన్న ఓప్రైవేట్‌జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గ్రామం నుండి ఆటోలో ఆమె నిత్యం వచ్చేది. ఆమెతో చనువు పెంచుకున్న ఆటో డ్రైవర్ ఆమెను నమ్మించి, శారీరకంగా వాడుకొని గర్భవతిని చేశాడు. దీంతో ఆ విద్యార్థిని ఫిర్యాదు మేరకు పోలీసులు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

## కళాశాల భవన నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

హిందూపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



పరిశీలిస్తున్న అధికారుల బృందం

పట్టణం లోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలలో రూ. 3.40 కోట్లతో నిర్మిస్తున్న భవనాలను రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం బుధవారం పరిశీలించింది. పి.ఎం. ఉషా అభివృద్ధి పనులను తనిఖీ చేసేందుకు ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ ఎం.వి. రమణారెడ్డితో పాటు, రాష్ట్ర పరిశీలకులు జి.తిరుపతిరావు, డిప్యూటీ ఇంజనీర్ నౌషాద్, అసిస్టెంట్ ఇంజనీర్ శివకుమార్ ఇక్కడికి వచ్చారు. అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి తెలిపారు. మిగిలిన నిర్మాణాన్ని వీలయినంత త్వరలో పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. భవన నిర్మాణాలతో పాటు, పి.ఎం.ఉషా పథకం క్రింద కొనుగోలుచేసిన జిమ్ పరికరాలు, కంప్యూటర్లు, డిజిటల్ స్క్రీన్ లు మొదలైన ఇతర సామగ్రిని కూడా రాష్ట్ర పరిశీలకులు పరిశీలించారు. ఇదే పథకం క్రింద నిర్వహించబడుతున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించి, అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.ఉషా కోఆర్డినేటర్ డా. శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేసులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేద్దాం..

### విద్యాంజలి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం-డీఈఓ జీ కృష్ణప్ప



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న డీఈవో జీ కృష్ణప్ప

కొత్తచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

స్వచ్ఛంద సంస్థలు సామాజిక అవగాహన కలిగిన వ్యక్తులు పూర్వ విద్యార్థులు దాతలు సహకారంతో ప్రభుత్వ బడులను బలోపతం చేయడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం అని డీఈవో జీ కృష్ణప్ప అన్నారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన కేంద్ర విద్యా శాఖచే నిర్వహించబడుతున్న విద్యాంజలి 2.0 వాలంటరీ ప్రోగ్రాము కు సంబంధించి బుధవారం మంగళకర పాఠశాల నందు జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష, శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ప్రతి మండలం నుండి మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ ఉపాధ్యాయుడు, రిసోర్స్ పర్సన్స్, ఎస్జీవోస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప మాట్లాడుతూ విద్యాంజ లి కార్యక్రమం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని సమాజంలో దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ విద్యాంజలి 2.0 ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సహాయం చేసేలా కృషిచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు పోర్టల్ లో అందరూ వెంటనే రిజిస్టర్ చేసుకుని తమ అవసరాలను అందులో పొందుపరచాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో , పెనుగొండ డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి జాన్ రెడ్డప్ప సెక్టోరియల్ అధికారులు చంద్రశేఖర్, హరి ప్రసాద్, పుల్లన్న, రెహమాన్, పణి శర్మ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఐఈ కోఆర్డినేటర్ డా. పుల్లన్న ,శ్రీ సాయి శివ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు మరియు పి.జయచంద్ర మండల విద్యాశాఖ అధికారి, కొత్తచెరువు వారు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు.

## ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో మెగా జాబ్ మేళా

### 14 కంపెనీలు.. 47 మంది ఎంపిక

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ప్రసంగిస్తున్న కరస్పాండెంట్ బైసాని



హాజరైన ఔత్సాహికులు

జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ డి జి ఎస్ కళాశాలలో బుధవారం మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఎమ్మెల్యే తో పాటు డి.ఎస్.పి. మహేష్, సిఐ ఆంజనేయులు, దాసా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ జాబ్ మేళా ద్వారా అర్హత ఉన్న నిరుద్యోగులు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించుకునే మహత్తర అవకాశం లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. బాగా మొత్తం 14 కంపెనీలు జాబ్ మేళాలో హాజరుకాగా 47 మందికి ఉద్యోగాలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్, సిబ్బంది మరియు వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కరాటే మాస్టర్ మృతి

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త



రఫిక్ ఫైల్ ఫోటో

హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ రఫీక్ అహ్మద్ 55 బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. హిందూపురం పట్టణంలో ఎస్డిజిఎస్ కళాశాలలో కరాటే మాస్టర్ గా రఫీక్ అహ్మద్ పనిచేస్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన రఫీక్ అహ్మద్ ను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కరాటే మాస్టర్ రఫిక్ అహ్మద్ మృతి పట్ల జిల్లాలోని కరాటే మాస్టర్లు, విద్యార్థులు హిందూపురం చేరుకొని ఆయన భౌతికాయానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కరాటే మాస్టర్లు లోకేష్, రియాజ్ ఖాన్, బాబా ఫక్రుద్దీన్, జనార్ధన్, ప్రవీణ్ కుమార్, శివరాజు, లక్ష్మీనారాయణ, గంగాధర్, హరి, వినయ్, ఇలియాజ్, సాదిక్, లక్ష్మీ ప్రియా, నవీన్ తదితరులు ఉన్నారు. రఫిక్ అహ్మదుకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నాడు.

## మలెమ్మదేవి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ



గ్రామదేవత మలెమ్మ దేవికి పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

గ్రామ దేవత మలెమ్మ దేవి ఊరు దేవర వేడుకల్లో ప్రభుత్వ విప్, రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెదేపా శ్రేణులతో కలిసి గ్రామ దేవత మల్లమ్మ దేవి ఊరు దేవర వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. బుధవారం డి.హిరెహాళ్ మండలం జాజరకల్లు గ్రామంలో జరిగిన గ్రామ దేవత వేడుకలకు ఆ గ్రామ తెదేపాశ్రేణుల ఆహ్వానం మేరకు ఆయన మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ బాటిల్ మోహన్ రెడ్డి తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. ముందుగా గ్రామ దేవత మలెమ్మ అమ్మవారి సన్నిధిలో తన అన్యాయులతో కలిసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఊరుదేవర వేడుకలను తిలకించి అమ్మవారి జాతర సందర్భంగా ఎలాంటి గొడవలకు తావివ్వకుండా పార్టీలకతీతంగా సమన్వయంతో వేడుకలు ముగించి గ్రామ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన తన అన్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.భీమరెడ్డి, బోయ నాగయ్య, భీమరెడ్డి, కోటి బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపల్లిలో అమర జవాన్‌కు ఘన నివాళి



జవాన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లిలో అమర జవాన్ చంద్రశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ టిఆర్‌పిఎఫ్ నాగమణి ఆధ్వర్యంలో చంద్రశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశం కోసం నక్సలైట్ల బాంబు దాడుల్లో వీరమరణం పొందిన చంద్రశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడన్నారు. మన మధ్య లేకపోయినా ఆయన సేవలు మన మధ్యనే ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గంగాధర్, టిడిపి నేతలు నాగరాజు, జయకృష్ణారెడ్డి, వీరజవాన్ మిత్రులు, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంపై అవగాహన

లేపాక్షి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షి ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ శ్రీనివాస్ అధ్యక్షతన ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ లేపాక్షి మండలంలో అక్షరాంధ్ర కార్యక్రమానికి 2 వేల మంది వయోజనులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆ జాబితాను వెంటనే సంబంధిత అధికారులకు ఆన్‌లైన్ ద్వారా పంపాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వయోజన విద్య డివిజనల్ సూపర్‌వైజర్ వరప్రసాద్ మాట్లాడుతూ వయోజనులకు సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు విద్యను నేర్పించాల్సి ఉంటుందన్నారు. ఆడియో, వీడియోల ద్వారా ఏ విధంగా వయోజనులకు విద్యను బోధించాలో వివరించారు. ఈ విషయంపై ఆనిమేటర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఏపిఎం సువర్ణ మాట్లాడుతూ వయోజనులను సంపూర్ణ విద్యావంతులుగా చేసేందుకు ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సంపూర్ణంగా సాధించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇక రైతులే ఈ పంట నమోదు చేసుకోవచ్చు

అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

గతంలో రైతులు సాగుచేసిన పంట వివరాలను సంబంధిత వ్యవసాయ శాఖ ఉద్యోగులే నమోదు చేయాల్సి ఉండేది. కాని ప్రస్తుతం ఈ పంట నమోదును రైతులే సొంతంగా చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని, వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని దొక్కలపల్లిలో ఈ పంట నమోదు ఏపి ఫార్మర్ రిజిస్ట్రీ ఎరువుల వినియోగం, పాడిపంటలు మానస పత్రిక, పంటలు యూటూబ్ ఛానెల్, పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వివిధ పథకాలు వివిధ పంటలలో పాటించాల్సిన నూతన యాజమాన్య పద్ధతుల గురించి మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలియజేశారు. రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఈ పంట వెబ్‌సైట్‌లో అన్నదాతలే స్వయంగా నమోదు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ పంటనమోదును రైతు సేవా కేంద్రం సిబ్బంది చేసేవారు, ఇప్పుడు రైతులే వారి మొబైల్ ఫోన్లలో గూగుల్‌ప్లే స్టోర్ నుంచి ఎపిఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి ఎంపిఇన్ సెట్ చేసుకోవాలి, ఆధార్ నెంబర్ ఆధారంగా వెబ్‌ల్యాండ్‌కి అనుసంధానమైన రైతులకలు చెందిన అన్ని భూ కమతాలు ఆ యాప్‌లో కనిపిస్తాయి. ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రం సిబ్బంది పంట నమోదు చేయని భూములకు సంబంధించి కూడా రైతులే స్వయంగా నమోదు చేసుకోవచ్చు. ఈ పంట నమోదు సమయంలో 20మీటర్ల జియో రెఫరెన్స్ హద్దులతో కూడిన పొలంలో ఫోటో తీసుకోవాలి, ఇందుకోసం రైతులు తప్పనిసరిగా తన పొలంలోనే ఉండాలి, ఇలా నమోదు చేసిన సమాచారం. సంబంధిత రైతు సేవా కేంద్రం సహాయకుడి ధృవీకరణకు వెళ్తుంది. పంట నమోదు స్థితి గతులపై ఆ రైతుకు సమాచారం అందిస్తారు. ఆ యాప్ ద్వారా రైతు సేవా కేంద్రం సిబ్బంది నమోదు చేసిన పంట వివరాలు సరిగా ఉన్నాయో లేదో కూడా పరిశీలించుకోవచ్చు. అవి సరిగా లేకపోతే ఫిర్యాదు చేసే అవకాశం రైతులకు కల్పించారు. అదే విధంగా రైతులు ఈ యాప్‌లో మార్కెట్ ధరల వివరాలు, పంటలో వివిధ రకాల చీడ పీడలు వాటి యాజమాన్యం గురించి తెలుసుకోవచ్చు. కావున రైతులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఈ అవకాశాలను ఉపయోగించుకోవాల్సినదిగా, అర్హత ఉన్న రైతులందరు కూడా ఫార్మర్ రిజిస్ట్రర్‌లో రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ప్రాంగణ నియామకాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల రికార్డు

### - విలేఖరులతో కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

ప్రాంగణ నియమకాల్లో మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నూటికి నూరుశాతం మంది ఉద్యోగాలు సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పారని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ బుధవారం తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో పాల్గొన్న తృతీయ సంవత్సరం డిప్లమో ఇన్ ఎలక్ట్రికల్ విద్యార్థులు 11 మంది అద్భుతమైన ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించారన్నారు. గతనెల 27వ తేదీన ఏబీఐ సోవాటెక్ ఆధ్వర్యంలో ఉరవకొండ పాలిటెక్నిక్‌లో జరిగిన ప్రాంగణ నియామకాల్లో నలుగురు విద్యార్థులు, 29న కళ్యాణదుర్గం పాలిటెక్నిక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఆధ్వర్యంలో జరిగిన నియామకాల్లో ఆరుగురు, క్యుమిన్స్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన నియామకాల్లో ఒకరు ఉద్యోగాలు సాధించారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన ప్రతి విద్యార్థికి 20వేల నుండి 25వేల రూపాయల వరకు జీతంతోపాటు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం, వార్షిక బోనస్ అందజేస్తామని ఆయా సంస్థలు తెలిపాయన్నారు. విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించడానికి కృషి చేసిన పాలిటెక్నిక్ ప్రాంగణ నియామకాధికారి ఎ.నరసింహులును ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అభినందించారు.

## 4వ తరగతి విద్యార్థులకు...గురుకుల ఎగ్జామ్స్ స్టడీ మెటీరియల్

### -ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అశోక్ సొంత విద్యార్థులపై ప్రత్యేక చొరవ



విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేసిన దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పాలసముద్రం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్ తాను పనిచేస్తున్న పాఠశాలలో 4వ తరగతి విద్యార్థులకు తన సొంత ఖర్చుతో స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి, పోటీ ప్రపంచంలో రాణించడానికి మరియు అంబేద్కర్ గురుకులాలు, ఏపిఆర్ఎస్, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలు వంటి ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదవడానికి ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, చిన్నతనం నుండి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరు విద్యా వ్యాప్తికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయచంద్రనాయక్, నాగలీల, సంప్రీతిబాయి, సునంద, ఆయా శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొండపాడులో రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు

గుత్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రాతిదూలం పోటీలను ఈశ్వర్ ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని తొండపాడు శ్రీబొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం రాష్ట్రస్థాయి ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఘనంగా ప్రారంభించారు. ప్రాచీన సాంప్రదాయాలను గౌరవిస్తూ ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విజేతలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రకటించిన మేరకు 1,01,116 నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ రంగస్వామిరెడ్డి, చినరెడ్డియాదవ్, పార్టీ కన్వీనర్ లక్ష్మీరంగయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చట్టపరంగా రికార్డులను పరిశీలించి న్యాయం చేయండి

### జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు.

రొద్దం. ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.



తహసిల్దార్ దగ్గర వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎంఆర్పిఎస్ నాయకులు.

రొద్దకంపల్లి పొలం 97 సర్వేనెంబర్ 16 ఎకరాల 40 సెంట్లు భూమి కోసం చాలా రోజులుగా వివాదం చోటుచేసుకుంది బుధవారం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తాసిల్దార్ ఉదయ శంకర్ రాజను కలిసి రికార్డులు తెప్పించి వివరాలు అడిగి తెలుసుకున్నారు 97 సర్వే నెంబర్ గల ప్రైవేటు భూమిని వైసిపి ప్రభుత్వం లో రామలింగ అనే వ్యక్తికి విక్రయించడం జరిగిందని చట్టపరంగా రికార్డులను పరిశీలిస్తే రామలింగా అనే వ్యక్తికి భూమి చెందుతుందని తెలియజేశాడు అదే సమయానికి రొద్దకంపల్లి గ్రామవాసులు పలు రికార్డు కాగితాలను తాసిల్దార్ కు ఇవ్వడంతో మీరిచ్చిన రికార్డులలో సరైన సమాచారం లేదని ఇంకా ఏవైనా పత్రాలను తీసుకుని వస్తే పరిశీలిస్తామని గ్రామస్తులకు తెలియజేశాడు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు తాసిల్దారును వివరాలు అడిగి తెలుసుకుని ఎవరైతే రికార్డు పరంగా అర్హత కలిగి ఉంటే వారికి భూమిని అప్ప చెప్పాలని సమస్య మా దృష్టికి వచ్చింది కాబట్టి నిజా నిజాలు నిగ్గు తేల్చుకునేందుకు ఈరోజు కార్యాలయానికి రావడం జరిగిందని ఇంతకు మునుపు ఈ సమస్యపై కొంతమంది దండోరా నాయకులు ఈ విషయంలో కలుగజేసుకొని అనవసర రాద్ధాంతం చేశారని మీ ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయని వారికి తగిన న్యాయం చేయాలని మా మండలానికి వచ్చి అనవసర రాత్రంతా చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని మా ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటామని హితవు పలికారు న్యాయపరంగా రికార్డులను అధికారులను పరిశీలించి ఎవరికైతే ఆ భూమి చెందుతుందో వారి వైపు ఎమ్మార్పీఎస్ నాయకులు ఉంటారని తెలియజేసి అనంతరం సమస్య ఉన్న భూమిని పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న రాజు ముత్యాలప్ప పెద్దన్న గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన విద్యాంజలి శిక్షణా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరి ంగ్ ఆఫీసర్ శ్రీ వేణుగోపాల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విద్యాంజలి కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఆయన తెలియచేశారు. బుధవారం కొర్రపాడు రీజియన్ ట్రైనింగ్ సెంటర్లో విద్యాంజలి కార్య క్రమం పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష సిఎంఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యాంజలి పోర్టల్ అనేది ప్రభుత్వ పాఠశాలలకు దాతలకు మధ్య వారధిగా పనిచేస్తుం దని అలాగే పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు విద్యా సంబంధిత సేవలను సంబంధించి కలిసి దాదాపు 100కు పైగా అంశాలను విద్యాంజలి పోర్టల్లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయడం ద్వారా దేశంలోని ప్రముఖ కార్పొరే ట్ కంపెనీలు స్వచ్ఛంద సంస్థలు పూర్వ విద్యార్థులు నేరుగా పాఠశాలలకు సహాయం అందించేందుకు అవకాశం ఉందని చెప్పారు. అలాగే బదురు లీనివీ 2, మాస్టర్ ట్రైనర్ మదన్ మోహన్ మాట్లాడుతూ.. కొంతమంది మోసగాళ్ళు విద్యంజలి పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు చూస్తున్నాము కావున ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు. మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించిన గోవర్ధన్, రంగనాయ కులు విద్యాంజలి పోర్టల్ సాంకేతిక అంశాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 31 మండలాల నుంచి ఎంఈఓ 2లు క్లస్టర్ ప్రధానోపా ధ్యాయులు రిసోర్స్ పర్సన్స్‌లు ఎన్‌జిఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల





బిటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేస్తున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీ.టెక్ మొదటి సంవత్సరం–మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు అధికారికంగా విడుదలైనట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఫలితాలను జేఎన్‌టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పులివెందుల గణితశాస్త్ర విభాగ ప్రొఫెసర్ డా.జి.శంకర్ శేఖర్‌రాజు చేతుల మీదుగా ప్రకటించారు. ఈ సెమిస్టర్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులందరికీ కళాశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలిపింది. విద్యార్థులు చూపిన కృషి, నిబద్ధత, పట్టుదల ప్రశంసనీయమని పేర్కొంటూ, వారి అకడమిక్ ప్రయాణం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి హాజరయ్యారు. అలాగే మేనేజింగ్ డైరెక్టర్ వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.టి. విష్ణు వర్ధన్, పరీక్షల విభాగాధిపతి జి.శ్రావణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్.ఫణి రాజారావు, అలాగే హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డా.ఏ.చంద్రబాబు పాల్గొన్నారు.

## పంట సాగు చేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోండి - మండల ఏఓ అన్వేష్‌కుమార్

శింగనమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఏఓ అన్వేష్‌కుమార్

మండల వ్యాప్తంగా రబి సీజన్‌లో పంట సాగు చేసిన రైతులందరూ వ్యవసాయ సిబ్బంది ద్వారా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వ్యవసాయ సిబ్బందిచేత నమోదు చేసిన పంట వివరాలు మొబైల్స్‌కు మెసేజ్ పంపడం జరుగుతుందని, రైతులు ఆ వివరాలను మెసేజ్‌లో తెలపబడిన వెబ్ లింగ్ ఆధారంగా డేటాను సరి చేసుకుని కరెక్టుగా ఉంటే యాక్సెప్ట్, రిజెక్ట్ చేయవచ్చన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మీ పంటను మీరే డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. అదే విధంగా పట్టాదారు పాసుబుక్కు కలిగిన ప్రతి రైతు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఎపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ నెంబర్ పొందాలని, ఇది ఉన్న రైతులకు మాత్రమే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ జమా చేయడం జరుగుతుందన్నారు.

## క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం - తరిమెల వైద్యాధికారి డా.శంకర్‌నాయక్

శింగనమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త




ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యమని తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తరిమెల పిహెచ్‌సి అధికారి డా.శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని వెల్‌నెస్ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొగతాగడం, మత్తుపదార్థాలు సేవించడం, గుట్కా నమలడం మానుకోవాలని వారు అన్నారు. ముఖ్యంగా మహిళల్లో పెరుగుతున్న రొమ్ముక్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్‌లను తొలి దశలోనే ఏ విధంగా గుర్తించాలో తెలియజేస్తూ, నేటి జీవన శైలి మార్పుల వల్ల ప్రబలుతున్న అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్‌ల స్థాయిలో క్యాన్సర్లు కూడా నమోదు అవుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల నుంచి కాపాడు కోవడానికి 18 సంవత్సరాలు నిండిన మహిళలకి రొమ్ము, గర్భాషయ, నోటి క్యాన్సర్‌ను గుర్తించడానికి ప్రతి గృహంలోనూ స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతోందని ఆయన తెలిపారు.

## అనంతపురం అండర్ 12 జోన్ విన్నర్స్ తపోవనం అకాడమీ జట్టు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఏడిసిఏ కార్యదర్శి

ఏడిసిఏ నిర్వహించిన శ్రీనివాసులు మెమోరియల్ అండర్–12 బాలుర విజేతగా తపోవనం జట్టు నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎస్‌వి రాప్తాడు జట్టుపై తపోవనం జట్టు 53 రన్స్ తేడాతో ఘనవిజయం సాధించి టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచినది. టోర్నమెంట్‌లో వరుసగా అద్భుత విజయలతో ఫైనల్‌కు చేరి విన్నెర్స్ ట్రోఫీ ను కైవసం చేసుకుంది. ఫైనల్ ముగింపు కార్యక్రమానికి ఏడిసిఏ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, టిసియే కోచ్‌లు శివ, క్రాంతి, కోచ్‌లు ప్రవీన్, జోషి పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి జిల్లా విద్యాశాఖ వర్క్ షాప్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 5వ తేదీ నగర శివారు పంగల్ రోడ్డులో ఉన్న ఆర్డిటి ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ఉమ్మడి జిల్లా మండల విద్యాశాఖ అధికారులు 1, 2 లకు, తిరిగి మధ్యాహ్నం 1:45 గంటలకు ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్లు, పర్యవేక్షకులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం జేడీ సుబ్బారావు, జేడీ అబ్రహం, ఇద్దరు కార్యాలయం పర్యవేక్షకులు, ఆర్జేడీ శామ్యూల్ హాజరవుతారని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

# ఛలో పోతిరెడ్డిపాడు పోస్టర్ల విడుదల చేసిన వైసీపీ నాయకులు

### బహిరంగ సభకు రైతులు భారీగా తరలిరావాలని పిలుపు



ఛలో పోతిరెడ్డిపాడు పోస్టర్లను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో బుధవారం వైసీపీ శ్రేణులు ఛలో పోతిరెడ్డిపాడు ఫోస్టర్లను విడుదలచేసిన వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ విడుదలచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ .సమన్వయకర్త డాక్టర్ సాకె శైలజనాథ్ పిలుపు మేరకు నియోజకవర్గంలోని 6 మండలాలనుండి పార్టీ మండల అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టను పూర్తి చేయాలన్న డిమాండ్‌తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం ఉంటుందని మాజీ మంత్రి శైలజనాథ్ తెలిపారు.నేడు నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో పోతిరెడ్డిపాడు గ్రామంవద్ద భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు.కృష్ణా జలాల పై రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తూ 9.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం కోసంవైఎస్ జగనోహన్‌రెడ్డి హయాంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రారంభించారు.గతంలో వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాయలసీమ జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించాలన్న లక్ష్యంతో హంద్రీనీవా పనులు సాగాయి.పోతిరెడ్డి హెడ్ రెగ్యులేటర్‌ను 10 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచారు.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40 వేల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట పనులకు చంద్రబాబు సమాది కట్టారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతిరెడ్డితో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను చంద్రబాబు ఆపేశారన్నారు .వైఎస్ జగన్ రాయల సీమకు నీటిని అందించాలన్న సంకల్పంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేపడితే చంద్రబాబు మాత్రం పనులు ఆపేసి రాయల సీమకు ద్రోహం చేస్తున్నారు.ఈ సభకు రాయలసీమ రైతులందరూ నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నార్పల సత్యనారాయణ రెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, మాజీ జడ్పి టీసీ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, పూల నారాయణస్వామి, ము త్యాలు శీనా,పు రుషోత్తం, సర్పంచు పార్వతి, మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య, నందినేని సత్తి,రంగారాయల్, అంకే నరేష్,రంగా,మాజీ డీలర్ సత్తి,సాయి, శివ్వరూప, సత్తిరెడ్డి, ఆది,తదితిరులు పాల్గొన్నారు.

# తరిమెల హత్యల నేరస్తుల దౌర్జన్యానికి అడ్డుకట్ట వేయలేని పాలన

### - గ్రామాలపై మత్తు మాఫియా నీడ

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

అనంతపురం జిల్లా శింగనమల మండలం తరిమెల గ్రామంలో అంగన్వాడీ టీచర్ ఎల్లమ్మ మరియు ఆమె కుమారుడు చిన్నాలు పై జరిగిన అత్యంత దారుణ హత్యలను సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ తీవ్ర ఆగ్రహంతో ఖండిస్తోంది. ఇది సాధారణ నేరం కాదు గ్రామీణ సమాజంపై భయం రేకెత్తించేలా నేరగాళ్లు రెచ్చిపోతున్నారని ఘోర సంకేతం .ఈ దారుణానికి నిరసనగా అనంతపురం టవర్ క్లాక్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు మాట్లాడుతూ రాష్ట్రంలో నేరస్తులు భయపడకుండా తిరుగుతున్న పరిస్థితి పాలకుల వైఫల్యం. నేరాలకు రాజకీయ రక్షణ ఉండకూడదు. చట్టాలు కఠినం గా అమలు కావాలి అన్నారు. గ్రామస్తుల వాంగ్మూలాల ప్రకారం, గతంలో నూ పలు నేర సంఘటనల్లో పేర్లు వినిపించిన, మత్తు పదార్థాల ప్రభావం ఉన్న గుంపులు గ్రామానికి వచ్చి భయాందోళనలు సృష్టిస్తున్న పరిస్థితులు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి శక్తులు పెరగడానికి కారణం పాలకుల నిర్లక్ష్యం, పోలీసు నిఘా బలహీనత. చట్టంపై భయం లేకపోవడమే ఈ దారుణానికి మూలం అన్నారు. కేసును చిన్నపాటి వ్యక్తిగత వివాదంగా మలచే ప్రయత్నం చేయకుండా, మత్తు దందాలు నేరగాళ్ల నెట్వర్క్ కుట్ర కోణం సహా సమగ్ర దర్యాప్తు జరపాలి. నిందితులను వెంటనే అరెస్టు చేసి అత్యంత కఠిన శిక్షలు విధించాలి. బాధిత కుటుం బానికి తక్షణ ఆర్థిక సహాయం, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్,అంగన్వాడి యూనియన్ రమాదేవి, సిఐటి యు నగర్ కార్యదర్శి ముత్తుజ, నాగభూషణం రైతు సంఘం చంద్రశేఖర్ రెడ్డి, ఐద్వా అశ్వని, కెవిపిఎస్ వెంకటేష్,, ఎర్రి స్వామి, అంగన్వాడి యూనియన్ నాయకులు రమణమ్మ, అరుణమ్మ, షాహినా, తదితరులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే వైసీపీ డ్రామాలు

### - జోగి, అంబటిలను పరామర్శించడం సిగ్గుచేటు - తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్

రాష్ట్రంలో వైసీపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక పథకం ప్రకారమే అల్లర్లు, అలజడి సృష్టించేందుకు ఆ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉసిగొలుపుతున్నారు అని సత్య సాయి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సోమశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ మీడియా సమాజంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుంటే తన పార్టీ కష్టమేనని వైసీపీ అధ్యక్షుడు, వైసీపీ నాయకులు డీలపడ్డారు. దీనితో దిక్కు తోచక ఒక ప్రణాళిక ప్రకారం అల్లర్లు మత ఘర్షణలు, కుల రాజకీయాలు చేయడానికి వైసీపీ నాయకులు పూనుకున్నారు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిన హిందువులు పవిత్రంగా పూజించే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డులో గత వైసిపి ప్రభుత్వంలో కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేయించి అపవిత్రం చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారు అని ఆరోపించారు.

కల్తీ లడ్డు గురించి కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఈ సిట్ విచారణలో శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి జరిగిందని వెల్లడైంది. దీనికి కారుకులైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కల్తీ లడ్డు వ్యవహారాన్ని ప్రక్కదో పట్టించడానికి జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు, జోగి రమేష్ లతో డ్రామాలాడిస్తున్నాడు. వారు సీఎం చంద్రబాబు గురించి ఇష్టానుసారం మాట్లాడడంతో వారికి గుణపాఠం చెప్పడం జరిగింది. సిగ్గు లేకుండా వా ళ్లను పరామర్శించడానికి వైసి పి అధినేత జగన్మోహన్ రెడ్డి పోవడం చాలా హాస్యా స్పదం గా ఉందన్నారు. ఈ విధంగా రోజు కొందరి వైసిపి నాయకులు ద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును, నారా లోకేష్‌ను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను మంత్రులను తిట్టించడం జగన్మో హన్ రెడ్డి ఆయన టీం ప్రణాళిక ఇది అన్నారు. కాపులపై దాడులు, బీసీ నాయ కులపై దాడులు అనే ఈ జగన్ నాటకాలు, వైసీపీ డ్రామాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.వైసీపీకి ఎప్పుడో సమాధి కట్టారని ఇది గ్రహించాలని ఆయన వైసీపీ నాయకులకు హితువు పలికారు.

# మత్తు జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### - సీఐ జి.రాజేంద్రనాథ్ యాదవ్

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో




సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రాజేంద్రనాథ్ యాదవ్



హాజరైన విద్యార్థులు

మద్యం, మాదకద్రవ్యాలు లాంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ జి. రాజేంద్రనాథ్ యాదవ్ విద్యార్థులకు సూచించారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధ వారం నగరంలోని ఒకటవ రోడ్డు నందుగల పొట్టి శ్రీరాములు హైస్కూల్లో "డ్రగ్స్ వద్దు భవిష్యత్తే ముద్దు " భారతావనికి యువతే ఆధారం అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఏమీ తెలియని చిన్న వయస్సులో మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకుని ముక్కు పచ్చలారని బాల్యాన్ని కోల్పోతున్నారని అన్నారు.వాటికి అలవాటు పడి బాల నేరస్తులగా కారాగారంలో ఉన్న పరిస్థితుల గురించి తెలియ జేసినారు. సమాజంలో ఎదిగేందుకు చదువు చాలా ముఖ్యమైనదని, చదువు మీద మాత్రమే ధ్యాస పెట్టాలని, డ్రగ్స్ వంటి వాటి మోజులో పడకూడదని వీటిని వాడిన,అమ్మిన కఠిన శిక్షలు ఉంటాయని ఆయన విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియ జేశారు. మాదకద్రవ్యాలు డ్రగ్స్, క్యాన్సర్ వీటన్నిటికీ గల సంబంధాలను, వాటి వల్ల జరిగే పరిణా మాలు, పిల్లలు, కుటుంబాలు, సమాజం, పాఠశాల లు, ఎలా నిర్వీర్యం అవుతాయో అనే విషయాలను జిల్లా మానసిక వైద్య నిపుణులు కె.విశ్వనాథ్ రెడ్డి పిల్లలకు వివరిం చారు.అలాగే పిల్లల్లో జరిగే మార్పులు వాటి వలన జరిగే నష్టాలు గురించి పిల్లలకు తెలియజేశారు.

అలాగే పిల్లలకు మానసిక సమస్యలు, మత్తు, మాదకద్ర వ్యాల వలన ఇబ్బంది పడుతుంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కి సంప్రదించాలని కౌన్సిలింగ్ తీసుకుని తమ భవిష్యత్తును కాపాడు కోవాలని ఆయన విద్యా ర్థులకు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీదేవి, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన నాయకులు గాంగే నాయక్, తిరుపాల్, రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి,లక్ష్మి నారా యణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించండి.. లేదంటే ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు కేటాయించండి

### - అసెంబ్లీలో ఉద్యోగుల గళం వినిపించాలని సింగనమల ఎమ్మెల్యేకు ఏపీజీఈఏ వినతి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ. 35 వేల కోట్ల బకాయిలను బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఒకవేళ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా నగదు రూపంలో చెల్లించలేని పక్షంలో, దానికి సరిపడా విలువ చేసే ఇంటి స్థలాలను ఉద్యోగులకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 11, 2026 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో, బుధవారం నాడు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకత్వం సింగనమల శాసనసభ్యు రాలు శ్రీమతి బండారు శ్రావణి గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభు త్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన 4 పెండింగ్ డీఏలు, ఐఆర్, పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి అంశాలపై రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా చూడాలని కోరారు.

ముఖ్యంగా ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 35 వేల కోట్ల బకాయిలపై అసెంబ్లీలో చర్చించి, నగదు చెల్లింపు సాధ్య ం కాని పక్షంలో ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి రాము నాయక్, రాష్ట్ర కార్య దర్శులు సాంబశివమ్మ, హను మంతు, మహిళా విభాగ రాష్ట్ర కార్యదర్శి సుజాత, సింగనమల తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు పాల్గొ న్నారు. అలాగే జిల్లా నాయ కులు వేణుగోపాల్, నాగరాజు, చంద్రశేఖర్, సు ధాకర్, వసంతమ్మ, వరప్రసాద్, తిమ్మరాజు, భగీరథరెడ్డి, వినయ్ తదితరులు హాజరయ్యారు.

# ఉపాధిహామీ సిబ్బంది, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న వై.వి.షణ్ముఖ

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంపై జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి ఉపాధిహామీ సిబ్బంది, పంచాయితీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో వై.వి.షణ్ముఖ కుమార్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పనుల ముగింపుపై, ఆన్ గోయింగ్‌లో ఉన్న పనులు, 30 శాతం పూర్తి అయిన పనులు, వేతనములు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి పనులను క్లోస్ చేయవలసిందిగా అధికారు లకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో యన్.సలీంబాషా, పథక సంచాలకులు, జిల్లా నీటి యాసమాన్య సంస్థ, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పంచాయితీరాజ్, పంచాయితీ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్‌లు, సురేష్, ఎస్‌ఈ, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఎంపిడిఓలు, ఎపిఓలు, ఈసిలు హాజరయ్యారు.

## డిఎస్పీ సయ్యద్ మహ్మద్ బాషాకు శుభాకాంక్షలు తెలిపిన దళిత గిరిజన ప్రజా సంఘాల జెఏసి



డిఎస్పీని సన్మానిస్తున్న జెఏసి చైర్మన్ రవిరాజు

శింగనమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ మహ్మద్ బాషాను బుధవారం దళిత గిరిజన సంఘాల జేఏసి చైర్మన్ రవిరాజు ఆధ్వర్యంలో కలిసి ఆయనను శాలువాతో సత్కరించి గజమాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థలో ఉత్తమ సేవలు అందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు డిఎస్పీ సయ్యద్ మహ్మద్ బాషా పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెరమెట్ల యల్లన్న, వెంకటాపురం చంద్ర నగేష్, పెద్దరాజు, విశ్వనాథ్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అదనపు తరగతులకు హాజరు కావాలి - ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు

మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వందరోజుల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉదయం, సాయంత్రం అదనపు తరగతులకు విద్యార్థులు తప్పక హాజరు కావాలని ఎంఈఓ నరసింహరాజు పేర్కొన్నారు. ఆయన బుధవారం సోదన పల్లి గ్రామంలో 10వ తరగతి విద్యార్థులను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఆరాతీసి 10వ తరగతి పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. రాత్రిపూట కనీసం 10 గంటల వరకు, తెల్లవారు జామున చదవాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించి ఉన్నతస్థాయి చదువు లకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతోపాటు పాఠశాల హెచ్ ఎం బాలచెన్నారెడ్డి, ఉపాధ్యాయులు నాగరాజు, బయపురెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దృష్టిహీనులకు జీవనాధారం

బళ్లారి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



దృష్టిహీనులుకు నాలుగు చక్రాల పండ్లు-కూరగాయల విక్రయ బండిని పంపిణీ చేస్తున్న మేయర్.

బళ్లారి నగర పాలక సంస్థ పరిధిలోని మారుతి కాలనీ మొదటి క్రాస్ ప్రాంతానికి చెందిన దృష్టిహీనులు ముకుం దప్రియ, ముకేష్ కుమార్‌ల జీవనోపాధికి తోడ్పాటుగా ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి నాలుగు చక్రాల పండ్లు- కూరగాయల విక్రయ బండిని ఏర్పాటు చేసింది. ఈ బండిని బళ్లారి నగర పాలక సంస్థ మేయర్ పి.గాదెప్ప బుధవా రం వారికి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి చేస్తున్న సామాజిక సేవలను అభినందించారు. భవిష్యత్తులో నగర పాలక సంస్థ ద్వారా ఇలాంటి అవసరమున్న మరిన్ని దివ్యాంగులను గుర్తించి సహాయక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ అంశాన్ని పాలక మండలి సమావేశంలో చర్చిస్తామని చెప్పారు.

## నిషేధిత పదం వినియోగంపై సంతోష్ లాడ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి: నారాయణస్వామి డిమాండ్.

బళ్లారి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



వినతి పత్రం అందజేస్తున్న సబితా సమాజం నాయకులు

రాష్ట్ర శాసనసభ సమావేశాల సందర్భంగా కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్ సవితా సమాజంపై నిషేధిత పదం ఉపయోగించడాన్ని ఖండిస్తూ, ఆయన బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సవితా సమాజ జిల్లా అధ్యక్షుడు నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఈ విషయమై బళ్లారి తహసీల్దార్ రేణుక ద్వారా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 2న శాసనసభ ఆవరణ లో మీడియా ముందే చేసిన వ్యాఖ్యలు సమాజాన్ని తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. తరతరాలుగా క్షౌర వృత్తి సహా సామాజిక సేవల్లో కొనసాగుతున్న సవితా సమాజంపై కులవివక్ష వ్యాఖ్యలు దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే నిరసనలు చేపడతామని హెచ్చరించారు .ఈ సందర్భంగా సవితా సమాజం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.దేవన్న, కోశాధికారి బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.రాము, సభ్యుడు తిమ్మప్ప, తిప్పన్న, అనిల్ వెంకటేష్ తిప్పేస్వామి ఉమేష్ కృష్ణమూర్తి నాగేష్ సోమశేఖర్ తిప్పేస్వామితదితరులు పాల్గొన్నారు.

## జయదేవ ఆసుపత్రి డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే హెచ్.ఆర్. గవియప్ప

బళ్లారి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న హెచ్.ఆర్. గవియప్ప.

విజయనగర నియోజకవర్గ శాసనసభ్యులు హెచ్.ఆర్. గవియప్ప బెంగళూరులోని ఆసియాలోనే అతిపెద్ద, అత్యాధునిక ప్రభుత్వ హృదయ చికిత్స కేంద్రంగా పేరుగాంచిన జయదేవ హృదయ రోగ విజ్ఞాన మరియు పరిశోధనా సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా జయదేవ హృదయ రోగ విజ్ఞాన , పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా. బి. దినేష్‌ను కలుసుకుని కీలక అంశాలపై చర్చించారు. విజయనగరలో నూతనంగా ప్రారంభమవుతున్న జిల్లా ఆసుపత్రిలో జయదేవ ఆసుపత్రి హృదయ రోగ విభాగాన్ని ప్రారంభించాలంటూ ఎమ్మెల్యే గవియప్ప వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వినతికి స్పందించిన డైరెక్టర్ డా. బి. దినేష్ ప్రభుత్వం అనుమతి తీసుకుని అవసరమైన పత్రవ్యవహారాలు పూర్తి చేసి, త్వరలో విజయనగరను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రాయలసీమకు అసలు ద్రోహి జగన్మోహన్ రెడ్డి

( మొదటి పేజీ తరువాయి ) రూ.3వేల కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టు మొదటి దశ విస్తరణ పనులను రికార్డు సమయంలో పూర్తిచేసి 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచామన్నారు. కేవలం 190రోజుల్లో 40 టీఎంసీల నీటిని తరలించడం ఓ రికార్డు కాదా అన్నది ఆలోచించాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో 2014 నుండి ఐదేళ్ల తో పాటు ప్రస్తుత ఏడాదిన్నర పాలనలో సుమారు రూ.20వేల కోట్ల రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేయగా, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల దరిద్ర పాలనలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తపరిచారు. దీన్నిబట్టి ఎవరికి రాయలసీమ పైన ప్రేమ ఉంది..? ఎవరు రాయలసీమ ప్రయోజనాలు కాపాడు తున్నారు..? ఎవరు రాయలసీమ ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నారు.? ఒకసారి సీమ ప్రజానీకం ఆలోచించుకోవాల న్నారు. వైసీపీ పార్టీ నాయకులు ప్రాంతాలు, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి కేవలం రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి నీచ, దౌర్భాగ్య,రాజకీయ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాయలసీమ ప్రజానీకానికి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు నటకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

04ATP04_04ATP04.qxd 04-02-2026 PM 10:43 Page 1



# గత ఐదేళ్లలో రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేశావో చెప్పు జగన్ రెడ్డి..

## జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు..సీమకు నువ్వు చేసినంత ద్రోహం మరెవ్వరూ చేయలేదు..జిల్లా నాయకులతో కలిసి ఎం.పి.ఆర్ డ్యాం పరిశీలన..

గార్లదిన్నె, ఫిబ్రవరి 04,ప్రభాతవార్త :

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేశారంటూ వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, గత ఐదేళ్లలో వారు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు డిమాండ్ చేశారు.జోన్-5 కోఆర్డినేటర్ కోవెలమూడి నాని, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడగు కేశవ రెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు తదితర నాయకులతో కలిసి గార్లదిన్నె మండలంలోని ఎంపీఆర్ డ్యామ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్యామ్‌లో నీటి నిల్వలు, ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతోందన్న వివరాలను తెలుసుకున్నారు. రాయలసీమ ప్రాంతానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధికంగా నీరు అందుతోందని, ఎక్కడా తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు లేవని తెలిపారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి ఇప్పటికే 40 టీఎంసీలకు పైగా నీరు తీసుకొచ్చామని, ఇంకా నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టుకు వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో సమాధానం



ఎంపీఆర్ డ్యామ్‌ను పరిశీలిస్తున్న జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు.

చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాయలసీమలోని అన్ని జలాశయాలు, ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉందని, ఇది నినాదాలకు కాదు ప్రత్యక్షంగా కనిపిస్తున్న నీరు, పనిచేస్తున్న కాలువలు, సాగులో ఉన్న పొలాలకు నిదర్శనమని పూల నాగరాజు పేర్కొన్నారు...

# మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే ఇద్దరు నేతల కలయిక

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.యం.షకీల్ షఫీని టీడీపీ కడప నగర అధ్యక్షులు లయన్ పి.మన్సూర్ అలీ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, మస్జిద్ ముతవల్లిల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. మైనార్టీల అభివృద్ధికి, వారి హక్కుల కోసం కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ యువ నాయకులు కట్టుబడి బాబాజీ, షేక్ నూర్ బాబా పాల్గొన్నారు.



మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే ఇద్దరు నేతల కలయిక

# లోపరహిత పట్టాదారు పాస్ పుస్తకాలే ప్రభుత్వ లక్ష్యం

## - దేమకేతపల్లిలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పర్యటన

చిలమత్తూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రైతులకు ఎలాంటి లోపాలు లేని పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ స్పష్టం చేశారు. చిలమత్తూరు మండలం దేమకేతపల్లి గ్రామంలో ఆయన బుధవారం పర్యటించారు. మార్చి నెలలో నిర్వహించనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాల డ్రాఫ్ట్‌లను జాగ్రత్తగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ఈకేవైసీ ప్రక్రియలో రైతుల వేలిముద్రల నమోదు, భూమి వివరాలు, రైతుల వ్యక్తిగత వివరాలలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారుల బృందం పనితీరును సమీక్షించారు. ఎలాంటి చిన్న తప్పిదాలు కూడా లేకుండా పాస్ పుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



రీ సర్వేను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



రీ సర్వేను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ప్రతి నెల 2 నుంచి 9వ తేదీ వరకు పంపిణీ :** జాయింట్ కలెక్టర్ ప్రజలతో నేరుగా మాట్లాడుతూ రీ సర్వే పూర్తైన గ్రామాలలో ప్రతి నెల రెండవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు పూర్తిగా లోపరహితమైన పాస్ పుస్తకాలు అందించాలనే ప్రభుత్వ కృషిలో భాగంగా జిల్లా యంత్రాంగం సమిష్టిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**కొడికొండలో రీ సర్వే పనుల తనిఖీ :** దేమకేతపల్లి పర్యటన అనంతరం జాయింట్ కలెక్టర్ కొడికొండ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. రీ సర్వే కోసం నియమించిన అధికారుల బృందం పనితీరును తనిఖీ చేసి, రైతుల భూముల వివరాలు ఖచ్చితమైన కొలతలతో నమోదు చేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు పాస్ పుస్తకాల తయారీ, రీ సర్వే, ఈకెవైసి వంటి అంశాలలో సమన్వయంతో పనిచేసి పనులను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు తహశీల్దార్ మనోజ్‌కుమార్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏకీకృత కుటుంబ సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## సర్వేను త్వరగా పూర్తి చేయాలని అధికారులును ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

కొత్తచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువులో ఏకీకృత కుటుంబ సర్వే ను జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పరిశీలించి ఈ సర్వేన త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారుజిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రం లో గ్రామ సచివాలయం 2 పరిధిలో ఆంధ్రప్రదేశ్ ఏకీకృత కుటుంబ సర్వే (యు ఎఫ్ ఎస్.. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) పరిశీలించారు

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ సేవలు క్రమబద్ధీకరించడా నికి గృహ సమాచారాన్ని నవీకరించడం లక్ష్యంగా ఇంటి ఒటికి వెళ్లి డిజిటల్ డేటాను సేకరించడం, జరిగింది ఈ సేకరణలో ఒక్కొక్క ఇంటిదగ్గర ఎంత సమయం పడుతుందని తెలుసుకొని ముందుగా కావలసిన డాక్యుమెంట్స్ చూసుకొని సర్వే చేయాల్సిందిగా ఉంటుంది ప్రతి ఉద్యోగి రోజుకు 10 కుటుంబాలను సర్వే చేయాలని వారికి కలెక్టర్ సూచించారు కొత్తచెరువులో ని సచివాలయం



కుటుంబ సర్వే నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

హ2 పరిధిలో 12వ క్లస్టర్ నందు సాకే సాయమ్మ కుటుంబం ను కలెక్టర్ సర్వే చేయగా ఈ సర్వేలో వారికి సొంత ఇల్లు కానీ, సొంత స్థలం కానీ లేవని తెలి యడ ంతో స్థలం మంజూరు చేయాలని తాసిల్దార్ బాలాం జనేయుల ను, ఇల్లు నిర్మించుకోవ దానికి హౌసింగ్ లోన్‌మ ంజూరు చేయవలసిందిగా ఎంపీడీవో నటరాజ్ ను ఆదేశించడం జరిగింది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం ఫిబ్రవరి4 ప్రభాతవార్త

.ప్రజల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా య నిధి కింద రూ.63లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. 19 నెలలో అర్బన్ నియోజకవర్గ ప్రజలకు సిఎంఆర్ఎఫ్ నిధుల కింద 452 మంది లబ్ధిదారులకు రూ.4.86కోట్లు అంద జేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, నాయకుడు రాయల్ మధు

# కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా వుంటా - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం ఫిబ్రవరి4 ప్రభాతవార్త

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా వుంటానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపాడు. బుధవారం అర బ్న్ టిడిపి కార్యాలయంలో 6,8 క్లస్టర్ ఇన్‌చార్జులు, 50 డివిజన్లు,4 పంచాయతీల ముఖ్యనాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ప్రధాన లక్ష్యం, విబేధాలను పక్కన పెట్టి ఐక్యంగా పని చేయాలని కోరారు. ప్రధానంగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, ఎక్కడైనా సమస్యలు వుంటే వాటిని పరిష్కరించి పార్టీకి మంచిపేరు తీసుకురావాలని కోరారు. పార్టీకి చెడ్డపేరు వచ్చే విధంగా వ్యవహరిస్తూ అధిష్టానం ఉపేక్షించదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్ బాలాంజినేయులు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమే శ్వర్, క్లస్టర్ ఇన్‌చార్జులు సరిపూటి రమణ, రాజారావుతో పాటు కో క్లస్టర్లు, యూనిట్, కోయూనిట్, బూత్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.



పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

# జోనల్ కో-ఆర్డినేటర్ నానికి ఘనంగా సత్కారం

అనంతపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

టిడిపి జోనల్ కోఆర్డినేటర్ కోవెలమూడి నానికి జిలా్ల అధ్యక్షుడు పూలనాగ రాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి తదతరులు ఘనంగా సత్కరించారు. బధవారం ఆయన జిల్లా కేంద్ర పార్టీ కార్యాలయంకు చేరుకోగా రాష్ట్ర నాయకులు ఆలం నరసానాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెల్ మురళి, నగర నాయకులు సుధాకర్ నాయుడు, గౌస్ మోహిద్దీన్ తదితరులు సన్మానించిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా కోవెలమూడి నాని మాట్లాడుతూ వారం రోజుల్లోపు పెండింగ్‌లో వున్న మండల, గ్రామ కస్టర్, బూత్ కమిటీలను పూర్తి చేయాలన్నారు.



కోఆర్డినేటర్ నానిని సత్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి తదితరులు

# పౌరహక్కులంటే పట్టదా..గిట్టదా..!

## : పౌరహక్కులపై అలసత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మార్పీఎస్
## : పీసీఆర్‌పై అవగాహనలో అధికారుల నిర్లక్ష్యం

యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి4, ప్రభాతవార్త :

గత రెండు మూడేళ్ల నుంచి పౌరహక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో మండల స్థాయి అధికారులు అలసత్వం వహిస్తున్నారని, నిర్లక్ష్యం వీడి ప్రతి నెలా ఎస్సీ కాలనీల్లో పౌరహక్కులపై అవగాహన కల్పించాలని ఎమ్మా ర్పీఎస్ నాయకులు ఇటీవల తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డిని కోరడం చర్చనీ యాంశంగా మారింది. ప్రతి నెల చివరి రోజు మండల స్థాయి అధికారుల ఒదరూ ప్రధానంగా రెవెన్యూ, పోలీసు అధికారులు సమావేశమై ఆయా గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ఈ అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉంది. కానీ రెండు మూడేళ్లుగా అలాంటి కార్యక్రమాలేవీ నిర్వహించడం లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా రు. సమాజ ంలోని అసమానతను రూపుమాపి అంటరానితనం, అస్పృశ్యతను దూరం చేసేలా రాజ్యాంగం కల్పించిన పౌరహక్కుల పరిరక్షణ చట్టాన్ని ఎస్సీలకు వివరించడంలో అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని దళిత సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఎస్సీలు సమాన హక్కులు పొందడంలోనూ, ఇతరులు తమ పట్ల వివక్ష చూపకుండా తమ హక్కులను కాపాడుకోవడంలోనూ, వెట్టిచాకిరీ నుంచి విముక్తి, పబ్లిక్ ప్రదేశాలలో ప్రవేశ నిరాకరణ వంటి అంశాలపై దళితవాడల్లో అవగాహన కల్పించి జనచైతన్యం నింపాల్సి ఉండగా అవేవీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. చదువుకున్న యువతలో మినహా పౌరహక్కుల పరిరక్షణ చట్టంపై చాలా మంది ఎస్సీలకు అవగాహనే లేదని, ఇక నుంచైనా మండల స్థాయి అధికారులు ఎస్సీ కాలనీల్లో పీసీఆర్‌పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నాయకులు పుల్లయ్య, నరసింహులు, సూరి, బాలు, చిరంజీవి తదితరులు డిమాండ్ చేస్తున్నారు.



పీసీఆర్‌పై అవగాహన కల్పించాలని తహసీల్దార్‌ను కోరుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# మూడు పార్టీల పాలన ప్రజలను నట్టేట ముంచింది..!!

## - ప్రజలను మభ్య పెట్టేందుకే కల్తీ నెయ్యి,సిట్ తెరపైకి - భూములన్నీ అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారు
## - కూటమి పాలనపై భవిష్యత్తు కార్యాచరణ - సీపీఐ రాష్ట్ర నాయకులు దేవరగుడి జగదీష్

గుంతకల్లు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో మూడు పార్టీల (కూటమి)పాలన ప్రజలను నట్టేట ముంచిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ ధ్వజమెత్తారు. ప్రజలను మభ్య పెట్టేందుకే కల్తీ నెయ్యి,సిట్‌ను తెరపైకి తెచ్చారన్నారు. బుధవారం బీటి పక్కీరప్ప భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకటేశ్వరస్వామి లడ్డు తయారీలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మెడికల్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయన్నారు.

రాజధాని అమరావతిలో 54 వేల ఎకరాలు అందుబాటులో ఉంటే, మరో 60 వేల ఎకరాలు అవసరమవు తాయని ముఖ్యమంత్రి చెప్పడం దేనికి సంకేతమన్నారు. ప్రపంచంలో ఎక్కడా లక్ష ఎకరాల్లో రాజధాని లేదన్నారు. ఎమ్మెల్యేలు పూర్తిగా కంట్రోల్ తప్పి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో పెట్టిన డబ్బును తిరిగి సంపాదించే దిశగా నిమగ్నమై ఉన్నారన్నారు. ప్రభుత్వ, వ్యవసాయ భూములను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఈనెల 16,17,18తేదీల్లో కాకినాడలో జరిగే మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిం చబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, రాము రాయల్, రామాంజనేయులు యాదవ్, గౌస్, మురళి, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నాయకులు జగదీష్

# నూతన పాసు పుస్తకాలతో రైతుల భూములకు మరింత భద్రత

## - రైతులకు నూతన పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అమడగూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నూతన పాసు పుస్తకాలతో రైతుల భూములకు మరింత భద్రత వుంటుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు పేర్కొన్నారు. అమడగూరు మండలం కసంద్రం పంచాయతీలో బుధవారం ఏర్పాటు చేసిన నూతన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి, ఆర్డీఓ సువర్ణ చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు శాశ్వత భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పారదర్శ కంగా సాగుతున్న ఈ ప్రక్రియ రైతులకు ఎంతో ఉపయోగ కరమన్నారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా భూ వివాదాలకు ముగింపు పలికి, రైతులకు న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంద న్నారు. పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా పొందే అవకాశం రైతులకు లభిస్తుందన్నారు. గ్రామంలోని రైతులు గతంలో రీ సర్వేలో జరిగిన తప్పులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సూచన మేరకు ఆర్డీఓ ప్రత్యేక అధికారులతో రీ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం, భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నా రు. మన ఆస్తిపై మనకి మాత్రమే హక్కు ఉండేలా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయడం చాలా సంతోషం గా ఉందని, తమ భూమి యొక్క వివరాలు ఆన్‌లైన్‌లో చూసుకునే విధంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభు త్వ పథకాలు అందేలా ఈ కొత్త పాసుపుస్తకాన్ని ప్రభుత్వం రూపొం దించిందని తెలిపారు. భూమిపై హక్కు ఉన్న ప్రతి రైతు ఎలాంటి వివాదాలు లేకుండా గర్వంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఇలాంటి ప్రభుత్వా నికి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ రైతులకు వారి వారి భూములపై వారికి హక్కులు కల్పించడమే ప్రభు త్వ ప్రధాన లక్ష్యమన్నారు. పట్టాదారు పాసుపు స్తకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పి ంచడంలో కీలక మని ఆర్డీఓ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయ కులు కాలేనాయక్, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ కృష్ణమూర్తి, రాజారెడ్డి, రమణారెడ్డి, తహశీల్దార్ రామనా థ్‌రెడ్డి, సిబ్బంది, అధికారులు, డీలర్లు ఈశ్వరప్ప, రాజారెడ్డి, రెడ్డప్ప, ప్రసాద్, రమణ, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

# ఆత్మబంధువులై దహన సంస్కారాలు చేసిన పోలీసులు

శింగనమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో భూ వివాదంలో సోమవారం రాత్రి దారుణంగా హత్యకు గురైన తల్లి యల్లమ్మ, కుమారుడు చిన్న మృతదేహాలకు బుధవా రం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టంకు బంధువులు ఎవరు రాకపోవడ ంతో పోలీసులే దగ్గరుండి పోస్టు మార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను పోలీసులే ఆత్మబం ధువులై తరిమెల గ్రామానికి మృతదేహాలను తరలించి దగ్గరుండి సాంప్ర దాయబద్ధంగా వారి దహన సంస్కారాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు సిఐ కౌలుట్ల య్య, ఎస్ఐలు విజయ్‌కుమార్, సాగర్‌లు దగ్గరుండి ఈ కార్యక్రమాలు నిర్వహించడం అనేది వారిలోని మానవత్వాన్ని తెలియజేస్తున్నాయి.



పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను తరలిస్తున్న పోలీసులు



దగ్గరుండి దహన సంస్కారాలు పూర్తి చేయిస్తున్న పోలీసులు



నగదు అందజేస్తున్న ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలిత

**దహన సంస్కారాల నిమిత్తం ఐసిడిఎస్ వారి ఆర్థిక సాయం :** భూ తగాదాల్లో ధారుణ హత్యకు గురైన అంగన్వాడి టీచర్ యల్లమ్మ, కుమారుడు చిన్నల దహన సంస్కారాలకు శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ చల్లాలలిత రూ.15వేలను పోలీసులకు అందజేశారు.

# నిందలు కాదు..నిజాలే..!


## : అను'మతి'లేని తవ్వకాలపై అధికారుల తనిఖీలు - రెవెన్యూ, గనుల శాఖ సంయుక్త విచారణ
## : ఖ'నిజాన్ని' తరలించకుండా రెవెన్యూ సిబ్బంది కాపలా



ప్రమాదం జరిగిన అక్రమ తవ్వ కాల గని వద్ద అధికారుల తనిఖీలు



అధికారులు తనిఖీలకు వస్తున్నారని తప్పించిన యంత్రాలు, పెట్టెలు



ఈ అక్రమ ఖనిజం తరలిం చకుండా ఇక నుంచి కాపలా..!

పెద్దవడుగూరు(తాడిపత్రి), ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః

పెద్దవడుగూరు మండలం కొం డుపల్లిలో సోమవారం రాత్రి ప్రమాదం చోటు చేసుకు న్న స్టీటైట్ గనిలోని అక్రమ తవ్వకాలు నిజమేనని సంబం ధిత అధికారులు ప్రాథమిక నిర్ధా రణకు వచ్చారు. ఈ అక్రమ గని పై వస్తున్న వార్తలు, జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని బుధ వారం రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికా రులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిం చారు.అక్రమ తవ్వకాలు సాగుతున్న 688- ఎ2బి1,697, 698ఎ, 698బి2, 698సి2, 699 సర్వే నంబర్లలోని 7.48 ఎకరాల భూమిలో తవ్వకాలకు ఎలాంటి అనుమతి లేదనే విషయం పైనా, ఈ భూమిలో సొరంగాలు ఏర్పాటు చేసుకొని అక్రమంగా తవ్వుకొని సొమ్ము చేసుకున్న అక్రమార్కుల వైనంపైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ చేపట్టారు. అధికారులు విచారణకు వస్తున్నారనే సమాచారం ముందస్తుగా తెలియడంతో ఖనిజం తవ్వకానికి, భూగర్భం నుంచి బయటికి తరలించడా నికి వినియో గించే యంత్రాలను, పరికరా లను అక్రమార్కులు కనిపించ కుండా చేయడం విశేషం. ఈ గనిలో తవ్వి తీసి నిల్వ ఉం చిన ఖనిజాన్ని గుర్తించిన అధికారులు ఆ ఖనిజాన్ని తరలించకుం డా రెవెన్యూ సిబ్బందిని ఇక నుంచి కాపలా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. భూగర్భ గనిలో ఇప్పటి వరకు ఎంత ఖనిజం వెలికి తీసి ఉంటారనే విషయాన్ని గని లోపల ప్రత్యేక సర్వే నిర్వహించి, ఆ ఖనిజం పరిమాణాన్ని బట్టి బాధ్యులకు జరిమానా విధించడం జరుగుతు ందని గనుల శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం 10 ఎకరాల కంటే ఎక్కువ ఉంటేనే భూగర్భ గనులకు అనుమతులు ఇచ్చే అవకాశం ఉన్నందున వీరికి భవిష్యత్తులో అనుమతులు రావడం కూడా కష్టమేనని గనుల శాఖ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో తహసీల్దార్ ఉషారాణి, గనుల శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ కవిత, సర్వేయర్ ఉమాదేవి, వీఆర్వో సుదర్శన్‌రెడ్డి తదితరులు పోలీసుల బందోబస్తు మధ్య పాల్గొన్నారు.